సాక్షి
నల్లగొండ
శుక్రవారం । 16 । ఆగస్టు । 2024

'వరలక్ష్మి' సెల్ఫీలకు ఆహ్వానం

నేడు శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం జరుపుకునే మహిళలూ.. మీ ఫొటోలను 'సాక్షి' పత్రికలో చూసుకోవాలనుకుంటున్నారా.. ఎందుకు ఆలస్యం.. మీరు పూజలో కూర్చున్న ఫొటో సెల్ఫీ తీసి ఈ కింద నంబర్‌కు వాట్సప్ చేయండి. శనివారం సంచికలో ప్రచురిస్తాం. సెల్ఫీ ఫొటోతో పాటు మీ పేరు, చిరునామా కూడా పంపాలి.

99596 25086





ఇలా రండి.. విహరించండి

- సాగర్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసుల చర్యలు
- రూట్‌మ్యాప్ విడుదల

- 10లో

న్యూస్‌రీల్

33,501 మందికి మూడో విడత రుణమాఫీ

నల్లగొండ అగ్రికల్చర్: రూ.2లక్షల లోపు పంట రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మూడో విడతలో భాగంగా మాఫీ చేసింది. ఈ మేరకు గురువారం రుణమాఫీ నిధులను విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా 33,501 మంది రైతులకు రూ.442.86 కోట్లు విడుదలయ్యాయి. అయితే గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు కావడంతో రైతుల ఖాతాల్లో ఆ నిధులు జమకాలేదు. శుక్రవారం ఉదయం రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

జిల్లా కోర్టులో స్వాతంత్య్ర వేడుకలు



జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న జిల్లా జడ్జి నాగరాజు, న్యాయవాదులు, సిబ్బంది

రామగిరి: జిల్లా కోర్టు ఆవరణలో గురువారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను జిల్లా ప్రధాన జడ్జి నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా మన దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సీనియర్, జూనియర్ జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే ధ్యేయం



అదనపు గోదాం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న డీసీసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు: రైతులకు అవసరమైన ఎరువులతోపాటు పంటల పెట్టుబడికి కావాల్సిన రుణం అందించి వారి అభ్యున్నతికి పాటుపడడమే ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు అదనపు గోదాం నిర్మాణానికి చైర్మన్ భూమిపూజ చేసి మాట్లాడారు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 35 సంఘాల ద్వారా 18,500 మంది రైతులకు రూ.150 కోట్ల రుణాలు అందించామన్నారు. ఈ సమావేశంలో సీఈఓ సుఖేందర్‌గౌడ్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా అంజయ్య



నియామక పత్రం అందుకుంటున్న అంజయ్య

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధిగా కనగల్ మండలం తిమ్మాజిగూడెం గ్రామానికి చెందిన పెరిక అంజయ్య నియమితులయ్యారు. ఈ మేరకు నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి గురువారం అంజయ్యకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, వంగూరి లక్ష్మయ్య, ఏర్పుల రవి, పెరిక హరిప్రసాద్, నాగరాజు, కార్తీక్, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్‌లో తలకిందులుగా జాతీయ జెండా!



జెండాను సరిచేస్తున్న కలెక్టర్

భానుపురి(సూర్యాపేట): స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే, జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేసిన సిబ్బంది.. జాతీయ జెండాను తలకిందులుగా కట్టారు. జెండా ఆవిష్కరించే క్రమంలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ క్షణాల్లో ఈ విషయాన్ని గుర్తించారు. జెండాను ఆవిష్కరించగానే తలకిందులుగా కనిపించంతో వెంటనే గుర్తించిన కలెక్టర్.. జెండాను కిందకు దించి సరిచేసి ఎగురవేశారు.

అభివృద్ధే లక్ష్యం

- పోరాటాలకు పొద్దుపొడుపు నల్లగొండ
- స్వరాష్ట్ర సాధనకు త్యాగాలు చేసింది ఇక్కడి బిడ్డలే..
- ప్రజా ప్రభుత్వంలో అంతా మంచే జరుగుతుంది
- స్వాతంత్య్ర వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి, చిత్రంలో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్సీలు నర్సిరెడ్డి, కోటిరెడ్డి, అధికారులు

ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం సిద్ధించింది. స్వాతంత్య్ర స్ఫూర్తి, స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య పునాదులపై డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది.

– మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ: అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు. ఉమ్మడి పాలనకు విముక్తి కల్పిస్తూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అందుకు యావత్ తెలంగాణ సమాజం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

ఈ పదేళ్లలోనూ అన్యాయమే..

ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు జరిగిన అన్యాయం గత పదేళ్ల పాలనలో కూడా జరిగిందన్నారు. గత ప్రభుత్వం రూ.వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పినా జిల్లాలో ఫ్లోరిన్ రక్కసి అలానే ఉందని కేంద్ర జలశక్తి నివేదికలో వెల్లడైందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సాగు, తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన ఆవశ్యకత మా ప్రభుత్వంపై ఉందన్నారు. నల్లగొండ అంటే పోరాటాలకు పొద్దుపొడుపు అని, సాయుధ పోరాట అమరుల నుంచి శ్రీకాంతాచారి వరకు రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసింది నల్లగొండ బిడ్డలేనని అందుకు మనం గర్వపడదామన్నారు. గత ప్రభుత్వం రూ.2 వేల కోట్లు ఇస్తే ఎస్ఎల్‌బీసీ పూర్తయి లక్షల ఎకరాలకు నీరందేదనిజిల్లా ప్రజలకు ప్రాణసంకటంగా మారిన మూసీనది ప్రక్షాళన చేసి తీరుతామన్నారు.

నిరుద్యోగులను నైపుణ్యవంతులుగా చేస్తాం

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఏటా లక్ష మంది నిరుద్యోగులను నైపుణ్యవంతులుగా చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో ఐటీఐ ప్రాంగణంలో రూ.20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో మంచి రోజులొస్తాయని మంత్రి పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు..

ఇప్పటికే ఆరు గ్యారంటీల అమలుకు పూనుకున్నామని, ఇందులో భాగంగా ఆడ పడుచులకు ఆర్టీసీ బస్సుల్లోలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. రూ.500కే వంట గ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.2 లక్షల రుణ మాఫీ చేసి చరిత్ర సృష్టించామని గుర్తుచేశారు.

పురోగతిలో సాగునీటి ప్రాజెక్టులు

నీటిపారుదల రంగంలో ఎస్ఎల్‌బీసీ హైలెవెల్ కెనాల్, లోలెవెల్ కెనాల్ ద్వారా 3 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నాం. ఉదయసముద్రం లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీరందించడానికి పంపుహౌస్ నిర్మాణం పూర్తయిందన్నారు. డిండి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా 200 గ్రామాలకు తాగు నీరు 3.61 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. బ్రాహ్మణవెల్లెంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తి కావొస్తుందన్నారు.



భరతమాత వేషధారణలో విద్యార్థిని

సంప్రదాయ నృత్య ప్రదర్శనలో చిన్నారులు

రైతులకు భరోసాగా ఉంటాం

రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతు బీమా కింద రైతులు 2.98 లక్షల మంది నమోదు చేసుకున్నారని, ఇప్పటి వరకు 1,387 మంది కుటుంబాలకు రూ.69.35 లక్షలు చెల్లించామన్నారు. 2023–24 యాసంగిలో 3.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అతి తక్కువ సమయంలో సేకరించి రూ.677 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. జూన్ 16 నాటికి 27 వేల ధరణి దరఖాస్తులు ఉండగా నేటి వరకు 20 వేలు పరిష్కరించామన్నారు. చేయూత పథకం కింద వృద్ధాప్య, వితంతు తదితర మహిళలకు 2,14,993 మందికి పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి..

జిల్లాలో విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి రూ.86.12 కోట్లతో 35 సబ్ స్టేషన్ల మంజూరు చేశామన్నారు. జిల్లా కేంద్రంలోని గంధంవారిగూడెంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీని త్వరలో ప్రారంభిస్తామన్నారు. అక్కడే 5 ఎకరాల్లో నర్సింగ్ కాలేజీ నిర్మిస్తామన్నారు. 938 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.40.83 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చటానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులకు మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



స్వాతంత్య్ర సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి



మిర్యాలగూడలో వంద అడుగుల ఎత్తు జాతీయ పతాకం ఆవిష్కరణకు హాజరైన విద్యార్థులు, పట్టణ ప్రజలు

ఉత్తమ సేవలకు గుర్తింపు 8లో

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్



నల్లగొండ టౌన్ : సమీక్షలో మాట్లాడుతున్న హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్

నల్లగొండ టౌన్: జిల్లాలో ప్రబలుతున్న సీజనల్ వ్యాధులైన డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవిందర్ నాయక్ ఆదేశించారు. గురువారం ఆయన నలగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆయా ప్రాంతాలలో వైద్య శిబిరాలను నిర్వహించి వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలన్నారు. పరిశుభ్రతపై దృష్టిసారించాలని సూచించారు. శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా చేపట్టే ఫీవర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఆస్పత్రిలో సకల సౌకర్యాలు

నాగార్జునసాగర్, హాలియా: సాగర్‌లోని ప్రభుత్వ కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రిలో సకల సౌకర్యాలు ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని తెలంగాణ వైద్య,ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్‌తో కలిసి హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాగర్‌లోని ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఆయా ఆస్పత్రుల్లో అందుతున్న సేవలగురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. పలు విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని, ప్రజలు, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణచక్రవర్తి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమారి, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి దుర్గయ్య, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ గీతారాణి, డాక్టర్ రవి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఆయా ఆస్పత్రుల డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.



హాలియా : పీహెచ్‌సీలో రోగితో మాట్లాడుతున్న రవీందర్ నాయక్

జ్వరాల కట్టడికి కదిలిన యంత్రాంగం

నేటి నుంచి జిల్లాలో ఫీవర్ సర్వే

- జ్వరపీడితుల వివరాలు సేకరించనున్న ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు
- జ్వరం తగ్గే వరకు వైద్యం.. ఎప్పటికప్పుడు అధికారులకు నివేదికలు
- ఇటీవల 'సాక్షి' ప్రచురించిన కథనాలపై స్పందించిన కలెక్టర్ నారాయణరెడ్డి
- ఐదు రోజులుగా ఎర్రబెల్లిలో వైద్యశిబిరం



నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామ వ్యూ

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: విష జ్వరాలతో ప్రజలు మంచంపడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్.. ఏ ఆస్పత్రిలో చూసినా జ్వరపీడితులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రధానంగా డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు ప్రబలుతున్నాయి. జిల్లాలో తిప్పర్తిలోని ఎస్సీ కాలనీ, నిడమనూరు మండలం ఎర్రబెల్లితోపాటు మరికొన్ని గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడ్డారు. దీంతో ఇటీవల 'సాక్షి' ప్రత్యేక కథనాలను ప్రచురించింది. దీనిపై స్పందించిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి.. జ్వరాల కట్టడికి ప్రత్యేక దృష్టి సారించారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే చేపట్టాలని వైద్యారోగ్యశాఖను ఆదేశించారు. కాగా, జిల్లా వైద్యారోగ్య శాఖ ఎర్రబెల్లి గ్రామంలో గురువారం ఐదో రోజు కూడా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించింది.

వారం రోజులపాటు జ్వర సర్వే

శుక్రవారం(16వ తేదీ) నుంచి అన్ని గ్రామాల్లో జ్వరాల సర్వే నిర్వహించేలా చర్యలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. అందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి జ్వర పీడితుల వివరాలు సేకరించి ఎవరైనా జ్వరంతో బాధపడుతుంటే వారికి జ్వరం నయమయ్యే వరకు ప్రతిరోజూ వైద్యం అందించడంతో పాటు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుని నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలోనూ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వార్డు అధికారుల ఆధ్వర్యంలో జ్వర సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వారు కూడా నివేదికలను ఏరోజుకారోజు అందజేయాలని స్పష్టం చేశారు.

కార్పొరేట్ స్థాయి సేవలు అందించేలా చర్యలు

ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రధాన ఆస్పత్రుల్లో గురువారం నుంచే జిల్లా యంత్రాంగం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తోంది. నల్లగొండలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రితోపాటు దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జున సాగర్ ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. దీంతో వాటిల్లో పూర్తి స్థాయి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా 24 గంటల పాటు గర్భిణులు, చిన్న పిల్లలకు వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ: ప్రభుత్వ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జిల్లా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. 78వ భారత స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా గురువారం ఆయన నల్లగొండలోని కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగ హక్కులన్నింటినీ పొందేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు టి.పూర్ణచంద్ర, జె.శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌ఓ) డి.రాజ్యలక్ష్మి, మోతీలాల్, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండలో...


నల్లగొండ పట్టణంలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్య్ర వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులు


పరేడ్ గ్రౌండ్‌లో డ్రోన్‌పై జాతీయ జెండా


స్వాతంత్రోద్యమ నాయకుల వేషధారణలో విద్యార్థులు


మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు


నల్లగొండ డీసీసీబీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

సూర్యాపేటలో...


స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి ఉత్తమ్, కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

యాదాద్రి భువనగిరిలో...


స్వాతంత్ర్య సమరయోధుడిని సత్కరిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పక్కన కలెక్టర్ హనుమంతు కె.జెండగే, డీసీపీ రాజేశ్‌చంద్ర


భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


స్టాళ్లను పరిశీలిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఏర్పాటు చేసిన శకటంపై విద్యార్థులు

ఉత్తమ సేవలకు గుర్తింపు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఆయా శాఖల అధికారులకు గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.


మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఈఓ భిక్షపతి


పి. శ్రవణ్‌కుమార్, డీఏఓ
ఎన్. రవి, ఆర్డీఓ, నల్లగొండ
బి. సుబ్రహ్మణ్యం, ఆర్డీఓ, చండూరు
వెంకటేశ్వర్లు, డీపీ ఆర్‌ఓ, కలెక్టరేట్
డా. మాతృనాయక్, డీసీహెచ్‌ఎస్, నల్లగొండ
సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్, నల్లగొండ


వి. వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల శాఖ అధికారి, నల్లగొండ
బి. సంతోష్, ప్రొహి బిషన్ ఎక్సైజ్ అధికారి, నల్లగొండ
కె. స్వర్ణలతారెడ్డి, సూపరింటెండెంట్, కలెక్టరేట్
నిరంజన్‌రావు, జేడీ, సీపీఓ ఆఫీస్, నల్లగొండ
జి. రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్, కలెక్టరేట్
కరుణాకర్‌రెడ్డి, సీసీ టు కలెక్టర్
ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్, సీసీ టు అదనపు కలెక్టర్
జి. కృష్ణ, తహసీల్దార్, చిట్యాల
జి. విజయ, సీనియర్ అసిస్టెంట్, తహసీల్దార్ కార్యాలయం, నార్కట్‌పల్లి
జె. సతీష్, సీసీ టు ఆర్డీఓ, నల్లగొండ
జె. కృష్ణయ్య, తహసీల్దార్, నిడమనూరు


అనిల్‌కుమార్, ఇన్ చార్జి తహసీల్దార్, తిరుమలగిరి(సాగర్)
ఎన్. నరేష్, డిప్యూటీ తహసీల్దార్, మునుగోడు
జీవీ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్, ఎస్‌డీసీ, ఆర్‌అండ్‌ఆర్
ఇందిరమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, నల్లగొండ


వి. యాదగిరి, వార్డు ఆఫీసర్, చిట్యాల
ఆర్. రాజు, అసిస్టెంట్ ఇంజనీర్, దేవరకొండ మున్సిపాలిటీ
ఎస్. భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, దేవరకొండ
ఎండీ గౌస్ అహ్మద్, మండల గిర్దావర్, నల్లగొండ
శేషగిరి శర్మ, ఎంపీడీఓ, మిర్యాలగూడ
పి. రాంరెడ్డి, ఎంపీడీఓ, కొండమల్లేపల్లి
బి. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, కేతేపల్లి
సంకు హరి, డీఆర్‌డీఏ ఏపీఎం, కనగల్
ఎ. లక్ష్మి, ఏటీఎం చిట్యాల, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ
ఎం. శ్రీనివాస్, ఏపీఓ, పీఏపల్లి
ఎ. చంద్రకళ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, నాగార్జునసాగర్
డి. లింగస్వామి, ఆర్ఐ, సివిల్ సప్లై, నల్లగొండ


వి. సుశాంతి, టెక్నికల్ అసిస్టెంట్, టీఎస్‌సీఎస్‌సీఎల్
శ్రీనివాస్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మునుగోడు
గిరిప్రసాద్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, నార్కట్‌పల్లి


పి. అనంతరెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్, నల్లగొండ
ఎం. విక్రమ్‌రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పాములపాడ్
బి.గోపాల్, ఆఫీస్ సబార్డినేట్, విద్యా శాఖ, నల్లగొండ
వెంకటయ్య, కలెక్టర్ డ్రైవర్
జమాల్, ఆఫీస్ సబార్డినేట్, కలెక్టరేట్
సైదయ్య, ఆఫీస్ సబార్డినేట్, అడిషనల్ కలెక్టర్
డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డీటీసీసీఓ
బి. రజని, ఫార్మసిస్టు, చండూరు పీహెచ్‌సీ
ఎన్. చంద్రకళ, సీడీపీఓ, దామరచర్ల
జి.జయపాల్, సూపరిం టెండెంట్, ఎస్సీ కార్పొ రేషన్, నల్లగొండ
ఎం. శ్రీనివాసులు, తహసీల్దార్, చందం పేట
బి. రాములునాయక్, అదనపు ఎస్పీ, నల్లగొండ


కె. రాజశేఖర్‌రాజు, డీఎస్పీ, మిర్యాలగూడ
ఎస్. రాఘవరావు, సీఐ డీఎస్‌బీ, నల్లగొండ
వై. లక్ష్మీనారాయణ, ఏఈఓ, తిప్పర్తి


కె. నాగరాజు, సీఐ, నార్కట్‌పల్లి
కె. ధనుంజయ, సీఐ, కొండమల్లేపల్లి
సైదాబాబు, ఎస్ఐ, నల్లగొండ
టి. రజని, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ లెక్చరర్, నల్లగొండ
శేఖర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, డీఎంహెచ్ఓ ఆఫీస్
పాండురంగారెడ్డి, గిర్దావర్, మర్రిగూడ
నీలిమ, ప్రత్యేక అధికారి, కొండమల్లేపల్లి
జహంగీర్, సేవా పతకం, ట్రాఫిక్ ఎస్ఐ
పాషా, సేవా పతకం, ట్రాఫిక్ కానిస్టేబుల్
పాశం సంపత్‌రెడ్డి, పీఏసీఎస్, తిప్పర్తి
ఎం. మల్లయ్య, హౌజింగ్ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్
జి. డానియల్ కుమార్, సీఐ, నల్లగొండ టూటౌన్


ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్, మత్స్యశాఖ కార్యాలయం, నల్లగొండ


ఐ. సంతోష్, ఆర్ఐ డీపీఆర్, నల్లగొండ
హేమ్లానాయక్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్, నల్లగొండ
ఎండీ. పర్వేజ్, మండల పంచాయతీ అధికారి, నకిరేకల్
డి. యాదయ్య, రికార్డు అసిస్టెంట్, డీపీఆర్ఓ ఆఫీస్, నల్లగొండ
డా. ఏ.కె. మాధురి, మెడికల్ ఆఫీసర్, పీహెచ్‌సీ, మునుగోడు
దుబ్బ ఇసాక్ రాజు, ఏఈఓ ఇండస్ట్రీస్
పద్మనాభం, ఎస్సీ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్, నల్లగొండ
సురేందర్‌రావు, ఈఈ, డీఈ ఇరిగేషన్, నల్లగొండ
పి. స్వామి, హెడ్ కానిస్టేబుల్, ఎక్సైజ్ శాఖ, నల్లగొండ
ఎండీ. నజీరుద్దీన్, సీనియర్ అసిస్టెంట్, డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్
ఎం. రాజు, డిప్యూటీ కమిషనర్, లేబర్ ఆఫీస్, నల్లగొండ
వై. శ్రీనివాస్, సూపరిం టెండెంట్, మత్స్యశాఖ కార్యాలయం, నల్లగొండ

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్యాయత్నం

- భార్య కాపురానికి రావడం లేదంటూ సెల్ఫీ వీడియోలో ఆవేదన
- చికిత్స పొందుతున్న యువకుడు

చివ్వెంల(సూర్యాపేట): భార్య కాపురానికి రావడం లేదంటూ మనస్తాపానికి గురైన యువకుడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం ఆవాస గ్రామం గుర్ర తండాలో గురువారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రతండాకు చెందిన ధరావత విజయ్ గతేడాది అదే తండాకు చెందిన బానోతు నిఖితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. నిఖిత ప్రస్తుతం తొమ్మిది నెలల గర్భవతి. కొద్దిరోజుల క్రితం నిఖితను ఆమె తల్లితండ్రులు పుట్టింటికి తీసుకెళ్లారు. ఇటీవల తన భార్యను తీసుకురావడానికి అత్తగారింటికి వెళ్లిన విజయ్‌ను రూ.50లక్షలు తన భార్య పేరిట డిపాజిట్ చేయాలని లేదా ఇల్లు, భూమి భార్య పేరు మీద రాయాలని అత్తంటి వారు డిమాండ్ చేస్తూ అతడిని కొట్టారు. తిరిగి అతడిపైనే కేసు పెట్టారు. దీంతో మనస్తాపానికి గురైన విజయ్ తన భార్య తన వద్దకు రాకుండా అడ్డుపడుతున్న మామ బానోతు బాలాజీ, అత్త గీత, వారి పెద్ద కుమార్తె నందు, తన భార్య మేన మామలు ఘున్నా, వినోద్, బుడ్డి, లచ్చుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశాడు.


సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగుతున్న విజయ్

కుటుంబ సభ్యులు గమనించి తండా శివారులో ఉన్న వ్యవసాయ భూముల్లో అతడి కోసం వెతకగా.. ఆచూకీ లభించడంతో వెంటనే సూర్యాపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా.. ఈ ఘటనపై తమకు సమాచారం అందిందని, యువకుడు ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అతడు కోలుకోగానే డాక్టర్ అనుమతి తీసుకుని పూర్తి సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

కేతేపల్లి: చేపలు పట్టేందుకు వెళ్లి నీటిలో మునిగి మత్స్యకారుడు మృతిచెందాడు. ఈ ఘటన కేతేపల్లి మండలం నోముల గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ శివతేజ్ తెలిపిన వివరాల ప్రకారం.. నోముల గ్రామానికి చెందిన బైరబోయిన శ్రీనివాసులు(30) చేపలు పట్టే వృత్తితో పాటు కూలీ పనులుచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం మూసీ ప్రాజెక్టు కుడికాలువ వెంట బొప్పారం తూము వద్ద చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో వల విసురుతుండగా కాలుజారి కాల్వలో పడిపోయి నీటమునిగి మృతిచెందాడు. మృతుడి భార్య నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

17, 18 తేదీల్లో నల్లగొండలో అగ్రి షో

- ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

నల్లగొండ అగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో ఈ నెల 17, 18 తేదీల్లో అతిపెద్ద అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని రైతుబడి యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు రాజేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ ఎగ్జిబిషన ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. దేశ, విదేశీ సాంకేతికతతో పనిచేసే అనేక రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు ఈ ప్రదర్శనలో చూడవచ్చన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు తయారుచేసే కంపెనీలు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయన్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు సమీప జిల్లాల రైతులు ఈ ఎగ్జిబిషన్‌కు హాజరై సరికొత్త సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే వేలాదిమంది రైతులకు విజిటింగ్ పాసులు పంపిణీ చేశామని, పాసులు లేకున్నా ఎగ్జిబిషన్‌కు హాజరుకావచ్చని ఆయన తెలిపారు.


స్టాళ్ల కోసం ఏర్పాటు చేస్తున్న గుడారాలు